ప్రజాశక్తి

బుధవారం 27 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

బకాయిల సాధన కోసం..

యుటిఎఫ్ పోరుబాట

- నేడు తాలూకా కేంద్రాలలో ధర్నాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బకాయిల సాధన కోసం యుటి ఎఫ్ పోరాబాట పట్టింది. బుధవారం సాయంత్రం నాలుగు నుంచి పది గంటల వరకు వివిధ తాలూకా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఓవి వీరారెడ్డి, డి.వీరాంజనేయులు తెలిపారు. అధికారంలోకి వస్తే ప్రతి నెలా ఒకటో తేదిన జీతం, మెరుగైన పి.ఆర్.సి, సకాలంలో డిఎలు, ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూరితమైన వాతావరణం కల్పిస్తామని 2019 అసెంబ్లీ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పిన మాట అని, కానీ ఆచరణలో ఇందుకు భిన్నంగా ఉందన్నారు. హామీలు ▶ 2లో

● ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-2024 క్యాలెండర్‌ను బాపట్లలో కలెక్టర్ రంజిత్‌బాషా, డిఆర్‌ఒ వెంకటరమణ మంగళవారం ఆవిష్కరించారు.

ఉద్యోగుల ఉద్యమ బాట

- ప్రభుత్వంపై పెరుగుతున్న తిరుగుబాటు
- 15 రోజులుగా సమ్మెలో అంగన్‌వాడీలు
- తాజాగా మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె
- కొనసాగుతున్న సర్వ శిక్ష ఉద్యోగుల దీక్షలు

ఒంగోలులో కార్పొరేషన్ కార్యాలయ వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఉద్యోగులందరూ సిఎం జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్‌తోనే కదులుతున్నారు. ఆయన ఎన్నికల ముందు అందరికీ హామీలు ఇచ్చారు. అధికారంలోకి రాగానే వాటిని పక్కనపెట్టేశారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నా వాటిని పట్టించుకోలేదు. ఇప్పటివరకూ వేచి చూసిన ఆయా వర్గాల ఉద్యోగ, కార్మికులు ఇప్పుడు ఆందోళన బాట పట్టారు. ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్నారు. వివిధ రూపాల్లో ఆందోళనలకు పిలుపునిచ్చారు. తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు.

గత 15 రోజులుగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. నిత్యం ఏదో రూపంలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. మంగళవారం నాడు ప్లేట్లను గరిటెలతో వాయిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, సిఎం జగన్ ఇచ్చిన హామీ అమలుచేయాలనే నినాదాలు మార్మోగాయి. కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. జిల్లాఅంతటా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఇక మంగళవారం నుంచి మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు తమను పర్మినెంట్ చేయాలనే డిమాండ్‌తో సమ్మె చేపట్టారు. నగరాల్లో అన్ని కార్యకలాపాలూ నిలిచిపోయాయి. చెత్త సేకరణ మొదలు తాగునీటి సరఫరా.. అన్నీ ఆగిపోయాయి. వీరి సమ్మెపై వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోకుంటే జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాంట్రాక్టు పద్ధతిలో ఉన్న సుమారు రెండు వేల మంది ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి. సర్వశిక్ష ఉద్యోగులు తమకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని ▶ 2లో

అద్దంకిలో సమ్మె చేపట్టిన మున్సిపల్ కార్మికులు

ఖాళీ కంచాలు మోగించి..

- కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన
- బాపట్లలో నల్ల బెలూన్లు ఎగరేసిన వైనం
- మద్దతు పలికిన సామాజిక సంఘాల నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె మంగళవారం 15వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ఒంగోలుతో పాటు పలు చోట్ల ఖాళీ కంచాలు మోగిస్తూ.. నిరసన తెలియజేశారు. బాపట్లలో నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు పలు సామాజిక సంఘాల నేతులమద్దతు తెలియజేశారు.

ఒంగోలులో కంచాలు మోగిస్తూ.. నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఒంగోలులో కలెక్టరేట్ వద్ద మంగళవారం అంగన్‌వాడీల నిరసన దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఖాళీ కంచాలు మోగిస్తూ.. నిరసన తెలిపారు. దీక్షలకు డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య, గిరిజన ప్రజా పోరాటం సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ, కెపిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి.పేతురు మద్దతు తెలిపి.. మాట్లాడారు. కార్యక్రమానికి యూనియన్ నాయకురాలు కె.ప్రశాంతి అధ్యక్షత వహించారు. సమ్మెలో సిఐటియు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి.కల్పన, కోశాధికారి కెవి.సుబ్బమ్మ, నాయకులు హేమీమా, సిహెచ్ జ్యోతి ,సంధ్యారాణి, కె.శ్రీదేవి, పద్మ, నిర్మల శేషమ్మ, నాగేంద్రమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బాపట్లలో నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నల్ల బెలూన్లు ఎగరేసి..

బాపట్ల: ప్రభుత్వమొండి వైఖరికి నిరసనగా బాపట్లలో అంగన్వాడీలు మంగళవారం నల్ల బెలూన్లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నా హామీలు నెరవేర్చకపోవడం పట్ల అంగన్వాడీలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం సమ్మె శిబిరం నుండి ఫైర్ స్టేషన్, జిబిసి రోడ్డు ద్వారా పాత బస్టాండ్ వరకు పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు సంఖ్యలో నల్లబెలూన్లతో ర్యాలీ నిర్వహించారు. సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందార్, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం అంగన్‌వాడీలు బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో నల్ల బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. దీంతో పాత బస్టాండ్ ప్రాంతం నల్లబెలూన్ల మయంగా మారింది. కార్యక్రమంలో అంగన్వాడీ బాపట్ల ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వి.శైలశ్రీ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఒంగోలులో భారీ జాతీయ జెండాతో ప్రదర్శన

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర'

ప్రత్యేక ఆకర్షణగా 2 కిలోమీటర్ల జాతీయ జెండా ▶ 8లో

ఉద్యోగుల ఉద్యమ బాట..

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టరేట్ వద్ద చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. వీరి డిమాండ్ కూడా పర్మినెంట్ చేయాలనేదే.. ఇంకా వాలంటీర్లు కూడా అక్కడక్కడా తమకూ ఇతర ఉద్యోగుల మాదిరిగానే కనీసవేతనాలు ఇవ్వాలని సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆందోళనలకు సిద్ధం కావాలని ప్రచారాలు చేస్తున్నారు. వీరంతా వైసిపి సైన్యం అనే ప్రచారం ఉండటంతో ఎంత మేరకు బయటకు వచ్చి ప్రభుత్వంపై పోరాటం చేస్తారనేది చూడాలి. ఏదేమైనా ఎన్నికల వేళ రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని వైపుల నుంచీ సిఎం హామీలు అమలుచేయాలని ఉద్యోగులు, కార్మికులు పోరాటాలు తీవ్రతరం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : స్వామి

శింగరాయకొండ : టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్లాంపేటలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, మేకల నరేష్, మేకల అంకమారావు, సాదం బ్రహ్మయ్య, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, మండలపు గాంధీచౌదరి, చిగురుపాటి శేషగిరి, మించల బ్రహ్మయ్య, షేక్ సందానిబాషా, సుదర్శి ప్రసాదరావు, శీలం చంటి, ఒలేటి రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాగర్ నుంచి గుండ్లకమ్మ ప్రాజెక్టుకు

2 టిఎంసిలు విడుదల చేయాలి

నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌కు వినతి

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

నాగార్జునసాగర్ నుంచి గుండ్లకమ్మ ప్రాజెక్టుకు 2టి ఎంసిల నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ రామచంద్రరావుకు రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. విజయవాడలోని రాష్ట్ర నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీరు కార్యాలయంలో రామచంద్రరావును మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతు సంఘాల నాయకులు ప్రాజెక్టు గురించి వివరించారు. కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టును ఖరీఫ్‌లో 60వేల ఎకరాలు, రబీలో 80వేల ఎకరాలకు సాగునీరు, 43గ్రామాలకు తాగునీరు అందించేలా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రాజెక్ట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గతేడాది సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలకు 3వ నంబరు గేటు కొట్టుకుపోయినట్లు తెలిపారు. ఫలితంగా సుమారు 10టి ఎంసిల నీరు సముద్రం పాలైనట్లు తెలిపారు. అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టలేదని తెలిపారు. తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి ఈనెల 8న 2వ నంబరు గేటు కొట్టుకుపోయినట్లు తెలిపారు. దీంతో సుమారు 4టిఎంసిల నీరు సముద్రం పాలైనట్లు తెలిపారు. కనీసం స్టాప్‌లాక్‌లు కూడా పనిచేయక పోకవడంతో నీరంతా వృథాగా పోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఒకటిన్నర టిఎంసిల నీరు కూడా లేదన్నారు. ఫలితంగా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి నెలకొందన్నారు. తొలుత వర్షాభావ పరిస్థితులు, తర్వాత తుపాను ప్రభావంతో పంటలన్నీ దెబ్బతిన్నట్లు తెలిపారు. దీంతో మరో సారి ఆలస్యంగా రైతులు పంటలు సాగు చేసినట్లు తెలిపారు. ఆ పంటలను కాపాడు కోవాలంటే సాగర్ నుంచి గుండ్లకమ్మ ప్రాజెక్టుకు 2టిఎంసిల నీటిని విడుదల చేయాల్సి ఉందన్నారు. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. దెబ్బతిన్న గేట్లకు వెంటనే మర్మతులు చేపట్టాలన్నారు. గుండ్లకమ్మ కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ చేసి పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. దీంతో స్పందించిన నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ రామచంద్రరావు సాగర్ నుంచి నీటిని విడుదల చేసేటప్పుడు గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిగణలోకి తీసుకుంటామని హామీఇచ్చారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌ను కలిసిన వారిలో రైతు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వై. కేశవరావు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె. జయంతిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. శ్రీకాంత్, రైతులు మారెళ్ల అనిల్, దొడ్డక చంద్ర, కాకాని మొర్జారి తదితరులు పాల్గొన్నారు.

చీఫ్ ఇంజినీర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అశోక్‌రెడ్డికి సన్మానం

కొమరోలు : టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్ ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని మండల పరిధిలోని చింతలపల్లె పంచాయతీకి చెందిన పలువురు నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అశోక్‌రెడ్డిని కలిసిన వారిలో చిన్న కొండయ్య, రాముడు, ఆచారి, వెంకట సుబ్బయ్య, బాలవీరయ్య, వల్లాల శ్రీను, ఓబుల నాయుడు, రామస్వామి, వీరశేఖర్, నరసయ్య తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.112/2015

ఇన్

ఓ.ఎస్.113/2010

బిట్వీన్:

ఐతా వెంకటేశ్వర్లు (డైడ్) అతని వారసులు

ఐతా అల్లూరయ్య మరియు వగైరాలు

...... పిటీషనర్/డి. హెచ్. ఆర్స్

వర్సెస్

బీసా సురేంద్రబాబు (డైడ్) అతని వారసులు

బీసా విజయలక్ష్మి మరియు వగైరాలు

.. రెస్పాండెంట్స్/ జె.డి.ఆర్స్.

టు,

1.బీసా విష్ణు, తండ్రి: లేట్ సురేంద్రబాబు, వయసు: 25 సంులు, ఇంటి నెం: 7–96, గాంధీబజారు, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా. .... రెస్పాండెంట్/జె.డి.ఆర్ నెం:3

2. బీసా విదేశి, తండ్రి: లేట్ సురేంద్రబాబు, వయసు: 22 సంులు, ఇంటి నెం: 7–96, గాంధీబజారు, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిలా ... రెస్పాండెంట్/ జె.డి.ఆర్ నెం: 4

పిటీషనర్ డిక్రీ పరిహారం నిమిత్తం పిటీషన్ వేసినారు. కావున సదరు పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా తీసుకొనక నిరాక రించినారు. మీరు హాజరగు నోటీసు నిమిత్తం 02-01-2024వ తేదిన వాయిదా వేసినారు. సదరు తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయ డమైనది.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా: 02-01-2024

మార్కాపురం డి.చిన్న హనుమానాయక్

న్యాయవాది, మార్కాపురం

యుటిఎఫ్ పోరుబాట

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయకపోగా ఉపాధ్యాయుల పట్ల ముఖ్యమంత్రి శత్రు పూరిత వైఖరి అవలంబిస్తున్నారన్నారు. నిబంధనల మేరకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాల్సి ఉందని, రెండు వారాలు దాటినా జీతాలు రాని పరిస్థితి ఉందన్నారు. దీంతో బ్యాంకుల్లో చేసిన అప్పులకు పెనాల్టీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వివిధ అవసరాల కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల దాచుకున్న పి.యఫ్, ఎ.పి.జి.యల్.ఐ. సరెండర్ లీవ్ చెల్లింపులు కూడా సకాలంలో చెల్లించ కుండా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. డి.ఎ. అరియర్లు ఎప్పుడు చెల్లిస్తారో తెలియదని, బకాయిలపై ప్రస్తావిస్తే రాబోయే నెలల్లో చెల్లిస్తామని దాట వేస్తున్నారని చెప్పారు. అదేమంటే ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెబుతున్నారన్నారు. ఇప్పటివరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం రూ.18,096 కోట్లుగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతూ యు.టి.యఫ్ దశలవారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో ఈ నెల 27న సాయంత్రం 4 నుండి రాత్రి 10 గంటల వరకు వివిధ తాలూకా కేంద్రాల్లో ధర్నాలు చేపట్టాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఆందోళన కార్యక్రమంలో వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొని.. ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

నోటీసు

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 9/2023

ఉడుముల కోటేశ్వరి ... వాది

V.s.,

మొదుళ్ళ కోటిరెడ్డి వగైరా ..ప్రతివాదులు

To

D5, మొదుళ్ళ సంధ్య, D/o. శ్రీనివాసుల రెడ్డి, Door No. 14-54, RTC బస్టాండ్ దగ్గర, పుచ్చలమిట్ట, అద్దంకి రోడ్, దరిశి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాది దావ పరిహారము కోరి మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.20-02-24 ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది : 20-02-2024

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, అడ్వకేట్, దరిశి

తేది : 26-12-2023 దరిశి, సెల్ : 94401 09385

U/ 021R66 నోటీసు

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Ep 6/2023 O.S 14/2022

జడ్డు బంగారురెడ్డి ...DHR / వాది

V.s.,

తానికొండ నవీన్ ఉరఫ్ నవీన్ చౌదరి ..JDR/ప్రతివాది

To

తానికొండ నవీన్ ఉరఫ్ నవీన్ చౌదరి S/o. వెంకటేశ్వర్లు, Door No. 1-94, రాజంపల్లి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు Ep లో DHR Ep షెడ్యూలు దాఖలు ఆస్తిని వేలం కోరి మీపై Ep దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.22-01-24 ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది : 22-01-2024

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, అడ్వకేట్, దరిశి

తేది : 26-12-2023 దరిశి, సెల్ : 94401 09385

ప్రతివాదికి నోటీసు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 26 / 2015

కోట కిషోర్ బాబు - వాది

Vs

నలమోతు రమేష్ బాబు & others - ప్రతివాదులు

To,

1. కనమర్లపూడి నాగలక్ష్మి (74 ప్రతివాది) తండ్రి లేట్ ప్రసాద రావు, దావగూడూరు (విలేజ్) జరుగుమల్లి (మం), ప్రకాశం జిల్లా.

2. నీలిశెట్టి స్వాతి, (75 ప్రతివాది) తండ్రి లేట్ ప్రసాద రావు, దావగూడూరు (విలేజ్) జరుగుమల్లి (మం), ప్రకాశం జిల్లా.

3. భాస్కరుణ రామక్రిష్ణ, (76 ప్రతివాది) తండ్రి లేట్ ప్రసాద రావు, దావగూడూరు (విలేజ్) జరుగుమల్లి (మం), ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల ఐ.పి. దావా వాది మీపై దివాలా నిర్ధారణ కొరకై మీ మీద దావా పిటిషను వేసియు న్నారు. సదరు దావాలో మీరు కోర్టు వారు పంపిన సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని అమలు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు తేది: 29-12-2023 న ఉదయం గం॥ 10.30 నిముషములకు పై కోర్టు వారు ఎదుట మీరు స్వయంగా గానీ లేదా లాయరు ద్వారా గానీ హాజరై మీ యొక్క సంజాయిషీ తెలుపుకోవలెనసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 29-12-2023

(కోర్టు వారి ఉత్తర్వులతో)

కొత్తూరి హరి కోటేశ్వర రావు

అడ్వకేట్, కందుకూరు, సెల్: 9849889024

ఆశా వర్కర్ల వినతి

యర్రగొండపాలెం : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం.రఫీ తెలిపారు. ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకట రమణ, జయకుమారి, లక్ష్మి, సుభాషిణి పాల్గొన్నారు. **చీమకుర్తి :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ అసిస్టెంట్ వెంకటేశ్వర్లరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష కార్యదర్శులు రమాదేవి, నాగమణి,నాయకులు నర్మదా, విజయ కుమారి, శివరంజని, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **మద్దిపాడు :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు రజని కుమారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆంజనేయులు, ఆదిలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

U/ 021R66 నోటీసు

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Ep 7/2023 O.S 15/2022

పేరం వెంకట నరసారెడ్డి ... DHR / వాది

V.s.,

తానికొండ నవీన్ ఉరఫ్ నవీన్ చౌదరి ... JDR/ ప్రతివాది

To

తానికొండ నవీన్ ఉరఫ్ నవీన్ చౌదరి S/o. వెంకటేశ్వర్లు, Door No. 1-94, రాజంపల్లి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు Ep లో DHR Ep షెడ్యూలు దాఖలు ఆస్తిని వేలం కోరి మీపై Ep దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.22-01-24 ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది : 22-01-2024

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, అడ్వకేట్, దరిశి

తేది : 26-12-2023 దరిశి, సెల్ : 94401 09385

నోటీసు

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోరులో

IA 332/2023 O.S 9/2023

ఉడుముల కోటేశ్వరి ... పిటీషనర్ / వాది

V.s.,

మొదుళ్ళ కోటిరెడ్డి వగైరా ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To,

R5, మొదుళ్ళ సంధ్య, D/o. శ్రీనివాసుల రెడ్డి, Door No. 14-54, RTC బస్టాండ్ దగ్గర, పుచ్చలమిట్ట, అద్దంకి రోడ్, దరిశి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషనర్ పరి హారము కోరి మీపై పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.20-02-24 ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది : 20-02-2024

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, అడ్వకేట్, దరిశి

తేది : 26-12-2023 దరిశి, సెల్ : 94401 09385

నోటీసు

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 246/2021

యేమిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ... వాది

V.s.,

మంచాల సుబ్బమ్మ వగైరాలు ..ప్రతివాదులు

To,

D2, మంచాల రవీంద్రారెడ్డి, 28Yrs S/o. లేటు వెంకట సుబ్బారెడ్డి,

D3, మంచాల కృష్ణారెడ్డి, 24Yrs S/o. లేటు వెంకట సుబ్బారెడ్డి both are R/o. దారంవారిపాలెం గ్రామం, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాది దావా పరిహారము కోరి మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.12-01-24 ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది : 12-01-2024

గువ్వల శ్రీనివాసులరెడ్డి, అడ్వకేట్, దరిశి.

తేది : 26-12-2023 సెల్ : 93469 17985

ప్రజాశక్తి

బుధవారం 27 డిసెంబర్ 2023

ఆరోగ్యం కోసమే 'ఆడుదాం ఆంధ్ర' : మంత్రి

ప్రజాశక్తి-మార్కాపురం

అందరి ఆరోగ్యం కోసం 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను మంత్రి డాక్టర్ సురేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎంపిడిఒ టి.చందన, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, డిఇ షేక్ సుభానీ,కౌన్సిలర్లు పాల్గొన్నారు. **రాచర్ల :** మండల పరిధిలోని అనుముల పల్లి గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపిడిఒ కవితా చౌదరి ప్రారంభించారు. అమమలవీడు గ్రామంలో తహశీల్దారు వెంకటేశ్వర్లు ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చీమకుర్తి :ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. ఆడుదాం ఆంధ్ర ర్యాలీని ప్రారంభించి వెంకాయమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి,జడ్‌పి సిఇఒ జాలిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు తప్పెట బాబూరావు, పత్తి కోటేశ్వరరావు, షేక్ బాషా, రామబ్రహ్మం, శేఖరరెడ్డి,సుబ్బారావు, ఓబులరెడ్డి, యల్లయ్య, మాణిక్యం, వైస్ ఎంపిపి శ్రీనివాసరావు,కమిషనర్ ఫజులుల్లా,భీమన వెంకటరావు, చంద్ర పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, జబివుల్లా, ఎంపిడిఒ నాగేశ్వరరావు, ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, ఎంఇఒ ఆంజనేయులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నిర్వహిస్తున్న పోటీలను మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి

చీకుమర్తిలో ర్యాలీలో పాల్గొన్న జడ్ పి చైర్‌పర్సన్ బూచేపల్లి

క్రీడలు ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ సురేష్

శ్రీరామ్ పద్మావతమ్మ, నారాయణస్వామి, ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రజు రమణయ్య, ఎంపిడిఒ రామచంద్రరావు, ఎంఇఒ ప్రసాదరావు, విఆర్‌ఒ మనోజ్ పాల్గొన్నారు.

పిసిపల్లి : పిసిపల్లి జడ్‌పి హైస్కూల్ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్యాల జఫన్య , జడ్‌పిటిసి ఓకేరెడ్డి లక్ష్మీప్రసన్న, సర్పంచి టి.మరియమ్మ, బి.మోహన్, జెసిఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : మండల పరిధిలోని కృష్ణంశెట్టిపల్లె జడ్‌పి హైస్కూల్ ో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపిపి కడప లక్ష్మి, ఎంపిడిఒ హేమలతాదేవి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కడప వంశీధర్ రెడ్డి, ఇఒఆర్‌డి చెన్నరావు, తహశీల్దారు సీతారామయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యువతలో మరింత భరోసాను నింపుతూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి గాయం సావిత్రి తెలిపారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి, హనుమంతునిపాడు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని వ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గాయం బలరాం రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ యక్కంటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిడిఒ కె.లలిత, ఎంఇఒలు గుర్రం పెద్దిరాజు, రమణయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ కస్తాల బాలజీ, సర్పంచి కత్తి రాజారావు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : క్రీడా కారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి నలమలపు అంజమ్మ తెలిపారు. అమ్మనబ్రోలు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, ఎంపిటిసి మహాలక్ష్మి, ఎంపిడిఒ జయమణి తహశీల్దారు సుజన్ కుమార్, ఎపిఒ రవిబాబు, ఎంఇఒ రవి నాయకులు నలమలపు కష్ణారెడ్డి, ప్రచారకమిటీ జిల్లా జనరల్ సెక్రటరీ డాకా రాజీవ్ రెడ్డి ,కంచర్ల సుధాకర్, సర్పంచులు ఘట్టమనేని అశోక్, బత్తుల ప్రవీణ పాల్గొన్నారు.

గిద్దలూరు : స్థానిక ఆదర్శ కాలేజీలో ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య. వైస్ చైర్మన్ ఆర్‌డి రామకష్ణ ప్రారంభించారు. అనంతరం వారు కాసేపు క్రికెట్ ఆడి క్రీడా కారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాతా దీపికా, మున్సిపల్ కమిషనర్ రామకష్ణయ్య, మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్, తహశీల్దారు సీతారామయ్య, ఎస్ఐ మహేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : ఎంపిడిఒ రాజకుమార్ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దుగ్గెం చెన్నమ్మ, పీడీ శీనారెడి, తహశీల్దారు వెంకటకష్ణారెడ్డి, ఎంఇఒ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఎఒ బుజ్జి బాయి, ఎంపిటిసి గొట్టం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల : ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. చిన్నారికట్లలో ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, సర్పంచి గోసుల అనురాధ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.శ్రీనివాసమూర్తి, ఎంపిటిసి కె.సుబ్బమ్మ, దిబ్బారెడ్డి, ఎపిఎం గోపాలకృష్ణారెడ్డి, సిసిలు, ఎజ్రా, రామయ్య, రాజయ్య, పంచాయితీ కార్యదర్శి కె.రాజకుమారి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : ఆడుదాం ఆధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిత్తూరి హారిక, స్పెషల్ ఆఫీసర్ జగన్నాధరావు, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, తహశీల్దారు వేణుగోపాల్, ఇంఇఒ మస్తాన్ నాయక్, ఎఒ జవహర్‌లాల్ నాయక్, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, వైసిపి నాయకులు గుమ్మా యల్లేష్ యాదవ్, గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు. **పుల్లలచెరువు :** ఆడుదాం ఆంధ్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు దాసు, వైసిపి మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి, కందుల వెంకటయ్య, జడ్‌పిటిసి వాగ్య నాయక్, ఇఒఆర్‌డి డి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దర్శి : ఆడుదాం ఆంధ్రను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. స్థానసిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏటా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించినట్లు, అందకు క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సబ్ కలెక్టర్ లోకేశ్వరరావు, మెప్మా పీడీ రవికుమార్, ఎంపిపి గోళ్ళపాటి సుధారాణి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సావిత్రి, ఎంపిడిఒ హనుమంతరావఖ, తహశీల్దారు వెంకటేశ్వర్లు, డీటీ రవిశంకర్, ఇఒఆర్‌డి శోభన్‌బాబు, ఎంఇఒ రమాదేవి, కమీషనర్ మహేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. తాళ్లూరు హైస్కూల్‌లో ఎంపిడిఒ తాటికొండ శ్రీనివాసరావు, ఎంపిడిఒ కొండా యుగ కీర్తి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జి.సుబ్బయ్య, కోఆప్షన్ మెంబరు కరిముల్లా, పిఎసిఎస్ చైర్ పర్సన్ యలమందరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసెఫ్, తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి, ఎంఇఒ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మృతిచెందిన విఆర్‌ఎ బ్రహ్మయ్య

రోడ్డు ప్రమాదంలో విఆర్‌ఎ మృతి

ప్రజాశక్తి- అద్దంకి

లారీ ఢీకొన్న ఘటనలో విఆర్‌ఎ మృతిచెందాడు. ఈ ఘటన అద్దంకి సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. బ్రహ్మయ్య (40)అనే వక్తి సింగరకొండ పాలెంలో విఆర్‌ఎగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజులాగే విధులు ముగించుకొని బైకుపై అద్దంకి వస్తుండగా బైకుకు ఆటో తగలడంతో బ్రహ్మయ్య కిందపడిపోయాడు. అదే సమయంలో నరసరావుపేట వైపు నుంచి అద్దంకి వస్తున్న లారీ బ్రహ్మయ్య తలపై నుంచి వెళ్లింది. దీంతో ఆయన అక్కడిక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న అద్దంకి తహశీల్దారు సుబ్బారెడ్డి తన సిబ్బందితో ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

బావిలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రమాద వశాత్తు బావిలో పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని సూరారెడ్డిపాలెంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... సూరారెరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రాచపూడి ఆదిత్య (19) పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ సెకండ్ ఇయర్ చదువున్నారు. విరేచనాలు అవుతుండడంతో సూరారెరెడ్డిపాలెం నుంచి మల్లవరప్పాడు రోడ్డులోని ఓ బావి వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాద వశాత్తు బావిలో జరిపడి మృతిచెందాడు. ఎస్ఐ షేక్.ఖాదర్ బాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని లంకోజనపల్లి శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.9,810 నగదును స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టిడిపిలో చేరిక

శింగరాయకొండ : శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామ పంచాయతీలోని బేసిన్‌పల్లి పాలెంలో తంబు నరసింహారావు ఆధ్వర్యంలో 15 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. వారికి కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాయిరెడ్డి మురళీ, నూతలపాటి చైతన్య, కానాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కె. నాగర్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గజ్జలకొండ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నారు బాపన రెడ్డి, ఎంపిడిఒ పోరెడ్డి అరుణ, ఎంపిడిఒ తోట చందన, ఎంపిటిసి రమేష్, వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణను అడ్డుకున్న ఎస్‌సిలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని పి.రాళ్ళపల్లి గ్రామానికి చెందిన కొంత మంది మంగళవారం ప్రభుత్వ భూమిని ఆక్రమించు కొనేందుకు ప్రయత్నించగా ఎస్‌సి అడ్డుకున్నారు. పి.రాళ్ళపల్లి గ్రామంలోని సర్వే నెం.462/1లో సుమారు 2వేల ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి ఉంది. గ్రామానికి చెందిన కొంత మంది యంత్రాలతో ఆ భూమిని చదును చేస్తుండగా విషయం తెలుసుకున్న ఎస్‌సిలు అక్కడి వెళ్లి పనులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే తమను ఆభూమిని చదును చేసు కోమరన్నారని, అందులో భాగంగానే తాము భూమిని చదును చేసుకుంటున్నట్లు ఆక్రమణదారులు తెలిపారు. ఆ భూమి ఆక్రమించు కొనేందుకు వీలులేదని ఎస్‌సిలు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు ఆ ప్రాంతానికి చేరుకొని హద్దులను పరిశీలించి ఆ భూమి తమ పరిధిలోని రాదని, అది రెవెన్యూ పరిధిలోనికి వస్తుందని అక్కడి నుంచి వెనుదిరిగారు.

భూ ఆక్రమణను అడ్డుకున్న గ్రామస్తులు

ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సమస్యల పరిష్కారం కోసం తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి అరియారం సురేష్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ కార్యాచరణ మేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు పామూరు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో సిఎస్‌పురం, పామూరు మండలాల్లోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు

చిన్నారులకు బహుమతులు

ప్రజాశక్తి - చీరాల

క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక సెయింట్ మర్క్స్ లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సండే స్కూల్ చిన్నారులకు ఆటల పోటీలు, క్విజ్, కంఠత వాక్యాలు, పలు సంస్కృతిక పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు తహశీల్దారు జె ప్రభాకరరావు పంపిణీ చేశారు. చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వాక్యపదేశం చేశారు.

బహుమతులు అందజేస్తున్న తహశీల్దారు

సురభి సుబ్బారావుకు నివాళి అర్పిస్తున్న హనిమిరెడ్డి

హనిమిరెడ్డి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని శింగరకొండపాలెం గ్రామానికి చెందిన సురభి చిన సుబ్బారావు మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి వైసిపి ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపిటిసి వెంకటేష్

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-పామూరు

బెజవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, అతని మిత్రుల ఆధ్వర్యంలో మంగళవారం రంగా చిత్రపటం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ గద్దె హేమ సుధా, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

భవనాలు పరిశీలిస్తున్న ఆర్డిఒ కె విశ్వేశ్వరరావు

కోర్టు భవనాలకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

స్థానికంగా ఏర్పాటు చేస్తున్న కోర్టు భవనాలకు ఒంగోలు ఆర్డీఒ కె విశ్వేశ్వరరావు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. శింగరాయకొండలో కోర్టు ఏర్పాటుకు ఎప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జీఒ విడుదల చేసిన సంగతి తెలిసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మధరావు కోర్టుకు సంబంధించి ఇప్పటికే కొన్ని భవనాలు స్థలాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌కు కోర్టుకు సంబంధించి భవనాన్ని ఖరారు చేయాలని సూచించిన నేపథ్యంలో ఆర్డీఒ కె విశ్వేశ్వరరావు సచివాలయ భవనాన్ని ఆర్అండ్‌బి బంగ్లాను పరిశీలించారు. శాశ్వత కోర్టు భవనం నిర్మాణం కోసం మండల పరిషత్ కార్యాలయం పక్కనున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట తహసిల్దార్ సిహెచ్ ఉష ఉన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

◆ బాపట్లలో నల్ల బెలూన్లతో నిరసన ర్యాలీ ◆ ఖాళీ పల్లాలు మోగిస్తూ ఇతర చోట్ల నిరసన ర్యాలీలు

రేపల్లెలో కాళీ కంచాలు మోగిస్తూ నిరసన

ప్రజాశక్తి - పంగులూరు

గత 15 రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపారు. ఖాళీ ప్లేట్లు వాయిస్తూ అంగన్వాడీ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అంగన్‌వాడీల నిరసన ప్రజలను ఆకర్షించింది. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల నిరవధిక ఆందోళన ప్రభుత్వానికి ఎక్కలేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసి, ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే రోజులు వస్తాయని అన్నారు. ప్రభుత్వానికి ముప్పు రాకముందే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

అద్దంకి : రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి స్టీల్ పళ్లెంలు మోగిస్తూ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ మెయిన్ రోడ్ గుండా తహశీల్దారు కార్యాలయానికి చేరుకుంది. కార్యక్రమంలో సిఐటియు యూనియన్ మండల అధ్యక్షురాలు జి శారద, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ వర్తింపచేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. డిమాండ్లు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. అనంతరం పళ్ళాలు మోగిస్తూ వినూత్న రీతిలో అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్టూరు సెక్టార్ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, జెట్టి నిర్మల కుమారి, శాంతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటీయు) యూనియన్ ఆధ్వర్యంలో రేపల్లె ప్రాజెక్ట్ కార్యాలయం ముందు సమ్మె, దీక్షా శిబిరం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఖాళీ కంచాలు మోగించి మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం నెహ్రూ బొమ్మ వద్దకు ఖాళీ కంచాలు మోగిస్తూ ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు 15రోజులు నుండి సమ్మె చేస్తుంటే సిఎం జగన్‌కు పట్టడం లేదని అన్నారు. పెరిగిన ధరల్లో భాగంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయ బద్ధమైన సమస్యల పరిష్కారం కోసం పూనుకోవటంలేదని అన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి డీ జోతి, నిర్మల జ్యోతి, ఎన్ కృష్ణకుమారి, దిల్షాద్, రాజ్యలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

చిన్నగంజాం : అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె మంగళవారం కొనసాగించారు. స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహానికి అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కారం కావాలని అంగన్‌వాడీ కార్యకర్తలు మొరపెట్టుకుంటున్నారు.

నిజాంపట్నం : అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు సమ్మెలో భాగంగా మంగళవారం ఖాళీ కంచాలు మోగించి నిరసన తెలిపారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, సీఐటీయు ఆధ్వర్యంలో తహశిల్దరు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో ఖాళీ కంచాలు మోగించి నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు ఉషా మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు గత 15రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికీ పట్టడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఏపీ అంగన్‌వాడీ యూనియన్, సిఐటియు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లూరు : తమ డిమాండ్స్ తక్షణం అంగీకరించాలని కోరుతూ అంగన్‌వాడీల నిరసన ధర్నాలు మంగళవారం కొనసాగించారు. కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజు కొనసాగింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి సుధాకర్, బొనిగల సుబ్బారావు, పద్మ, వనజ, సౌభాగ్యం, నగరాజకుమారి, భాగ్యం పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : యుటిఎఫ్ మండల కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌వలి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మెకు యుటిఎఫ్ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం పెన్షనర్ల సంఘం నాయకులు కమలేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో చిలుకూరి హనుమంతరావు, తకిట శ్రీనివాసరావు, శివరామకృష్ణ, చెంచయ్య, సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకటరావు, ప్రాజెక్టు లీడర్లు సరళ, శ్రీదేవి, లక్ష్మి, తులసి, దేవమని, దేవమ్మ, ఎస్తేరు రాణిమ్మ పాల్గొన్నారు.

చీరాల : స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన ధర్నా 15వ రోజుకు చేరుకుంది. ఖాళీ ప్లేట్లు, గరిటాలతో కొడుతూ శబ్దం చేస్తూ నిరసనను వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలిజిబెత్ రేఖ మాట్లాడారు. క్రిస్మస్ పండుగ రోజు కూడా తమ ఆవేదనను నిరసన రూపంలో తెలిపామని అన్నారు. ధర్నా చేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలపై ప్రభుత్వం పరోక్ష దాడులకు దిగడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు పాల్గొన్నారు.

పర్చూరు : తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఖాళీ పళ్లాలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, బండి శంకరయ్య, ఎం డేవిడ్, బి చినదాసు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అంగన్‌వాడి కార్యకర్తలు 15వ రోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఖాళీ కంచాలు మోగిస్తూ నిరసన తెలిపారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం పల్లెం, గరిటతో కంచాలు మోగించి నిరసన వ్యక్తం చేశారు. వేమూరు ప్రధాన సెంటర్లో అంగన్‌వాడీల నిరసన దీక్షలు కొనసాగించారు. సిఐటియు నాయకులు జి సుధాకర్, బి ఆగస్టిన్ మాట్లాడారు. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు.

కారంచేడు : అంగన్‌వాడిల సమ్మెలో భాగంగా తహశీల్దారు కార్యాలయం వద్ద కంచాలను గరిటలతో మోగించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా సిఎం స్పందించి డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు

భట్టిప్రోలులో అంగన్‌వాడీల నిరసన ధర్నా

ఇంకొల్లులో యుటిఎఫ్ నేతల సంఘీబావం

మార్టూరులో రైతు నేత రామకోటేశ్వరరావు మద్దతు

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం

చీరాలలో సమ్మె సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం నుండి కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, ఆదాయ పరిమితితో సబందం లేకుండా కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ఎన్నికల అనంతరం హామీలు నెరవేర్చలేదని సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు అన్నారు. వైసిపి అధికారానికి వచ్చిన నాలుగున్నరేళ్లలో 20నుండి 25సార్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో మున్సిపల్ కార్మికుల జెఎసీ చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేక పోవడంతో అనివార్య పరిస్థితుల్లో కార్మికులు సమ్మెకు దిగినట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు లింగం జయరాజు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పనిముట్లు రిపేర్ చేయించాలని, కార్మికులకు ఇవ్వాల్సిన గ్లౌజులు, చెప్పులు, సబ్బులు, బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 15 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలకు మున్సిపల్ కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎండ్లూరి సింగయ్య అధ్యక్షత వహించగా కమిటీ నాయకులు నూతలపాటి రాజు, శంకర్, అల్లడి కిషోర్, దుడ్డు శ్యామల, రాంబాబు, కోటేశ్వరమ్మ, కుమారి, భూలక్ష్మి, దానమ్మ, మరియమ్మ, సంధ్యా, తిరుపతమ్మ పాల్గొన్నారు.

అద్దంకి : మునిసిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం మంగళవారం చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. గత నాలుగైదు మాసాల నుండి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సలహాదారులకు సమస్యను విన్నవించినప్పటికీ పరిష్కారం చేయకపోవడంతో విధి లేని పరిస్థితిలో కార్మికులు నిరవధిక సమ్మెకు వెళ్లినట్లు చెప్పారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డి, తంగిరాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్మికులనాయకులు పి ఆదాం, భీష్మ, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి - మద్దిపాడు

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు పేట్లపై శబ్దాలు చేస్తూ నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెలకు గ్రానైట్ యూనియన్ కార్యదర్శి బి.వీరాంజనేయులు, ఓబులేసు, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బి.వెంకట్రావు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, రైతు సంఘం మండల నాయకులు కనపర్తి సుబ్బారావు, అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మి, జయప్రద, లక్ష్మి, సుజాత, నాగలక్ష్మి, రజిని, గోవిందమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా చిన్నారులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు పేట్లపై శబ్దాలు చేస్తూ నిరసన తెలిపారు. వీధుల్లో ర్యాలీ నిర్వహించిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు దగ్గుపాటి సోమయ్య మాట్లాడాతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. జగన్ మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. సమ్మెకు ఎఐటియుసి నాయకుడు అందే నాసరయ్య, కెవిపిఎస్ నాయకుడు కొండేటి నగేష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదం లక్ష్మి, ప్రభావతి, రమాదేవి, రేణుక, పార్వతి, వెంకటరత్నం, భాగ్యలక్ష్మి దేవి, నారాయణమ్మ పాల్గొన్నారు.

వెలిగండ్ల : అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు సిహెచ్.రఫియా మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు రాయల మాలకొండయ్య, అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ నాయకులు పెద్దక్క, మాధవి, మంజుల, శైలా, అనురాధ, వెంకట లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు

యర్రగొండపాలెం : అంగన్‌వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం.రఫీ డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ప్లేట్లతో చప్పుడు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకురాళ్లు మల్లేశ్వరి, సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బలు, సిహెచ్ సునీత, అరుణ, జయమ్మ, నాగరాజుకుమారి, సుబ్బులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకట లక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.

కనిగిరి :అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలకు అంగన్‌వాడీల పిల్లలు మద్దతు తెలిపి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి కేశవరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, సౌందర్య, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర పాల్గొన్నారు.

పొదిలి : అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. మర్రిపూడిలో అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి, నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, రేగుల వీరనారాయణ, గొంటు హనుమారెడ్డి, వెంకటరెడ్డి, మోహన్ రావు, బ్రహ్మయ్య కష్ణారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు, ఆశావర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు పొదిలి : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా వెంకటరెడ్డి, ఎంపిడిఒ, తహశీల్దారు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొదిలి : అంగన్‌వాడీ సమ్మెకు యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో యుటిఎఫ్ నాయకులు షేక్ అబ్దుల్ హై, పి.బాలవెంకటేశ్వర్లు, పోలు వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లానాయకులు దాసరి గురుస్వామి, జి.ఐజాక్ ఉన్నారు .

టంగుటూరు : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కంచాలపై శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ, నాయకులు తిరుపతమ్మ, విశ్వవాణి, బోడపాటి హనుమంతరావు, రంగారావు, భారతి, నాగమణి, బాలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పామూరు : అంగన్‌వాడీ సమ్మెకు మద్దతుగా, ఆశా వర్కర్స్, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజియా, సావిత్రి, రమణమ్మ, నారాయణమ్మ, ఎలిసమ్మ, పద్మపాల్గొన్నారు

దర్శిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మద్దిపాడులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మార్కాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మర్రిపూడిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

వెలిగండ్ల : 2024 నూతన సంవత్సర ప్రజాశక్తి క్యాలెండర్‌ను టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు మొటాటి వెంకటసుబ్బారెడ్డి మంగళ వారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దారెడ్డి సుబ్బారెడ్డి, వాలిచర్ల శ్రీను, వాలిచర్ల ఖాసింపీరా, పంతగాని నారాయణ, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, బాలకష్ణ, రామయ్య పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

హనుమంతుని పాడు : మండల పరిధిలోని ఉసుళ్ళపల్లి గ్రామంలో కిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ వర్గ స్థాయిలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి ముప్వా రంగసాయి యాదవ్ మంగళవారం ప్రారంభించారు.

ఉపాధి పనులు కల్పించాలని వినతి

మద్దిపాడు : ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బసవన్నపాలెం పంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు మాట్లాడుతూఉపాధి పనులు ప్రారంభించాలన్నారు. ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పిం చాలలన్నారు. రోజూ కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొంగాల చిన్న, రెబ్బవరపు చింపయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

కొనకనమిట్ల : పర్చూరులో ఈనెల 23, 24, 25 తేదీల్లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొనకనమిట్ల మండలం గొట్లగట్టు పాఠశాల బాలికల జట్టు తతీయ స్థానం సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు పీడీ బాలగురవయ్య, హెచ్ఎం విజయలక్ష్మి, గ్రామస్తులు అభినందించారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెబాట

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తమ డిమాండ్లు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు మంగళవారం నుంచి సమ్మె బాట పట్టారు. విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంపాయిస్ ఫెడరేషన్ (సిఐటియు)పిలుపులో భాగంగా కార్మికులంతా సమ్మెలోకి వచ్చారు. కార్మికులు సమ్మెతో చెత్త సేకరణ పనులు నిలిచిపోయాయి. డోర్‌డోర్ కనెక్షన్ ఆగిపోయింది. తొలుత మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి ఆర్‌టిసి డిపో వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత నాలుగున్నరేళ్లుగా అనేక రూపాల్లో పోరాటాలు,ఆందోళనలు చేస్తున్న చర్చల పేరుతో ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు రత్నకుమారి, గోపి, విజయమ్మ, శ్రీలక్ష్మి, సుబ్బారావు, కె వెంకటేశ్వర్లు, రంపతోటి శ్రీనివాసరావు, కాకుమాని వెంకటేశ్వర్లు, బల్ల ఏడుకొండలు, నరసింహం, బాలకృష్ణ, రాగే రాములు పాల్గొన్నారు. కార్మికులకు పెన్సనర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు పేతురు సంఘీభావం తెలిపారు. ఆప్కాస్, కోవిడ్ కార్మికులంతా సమ్మెలోకి వెళ్లడంతో నగరంలో పారిశుధ్య పనులు స్తంభించాయి. ఇళ్లవద్దకు వెళ్లి చెత్త సేకరణ జరగలేదు. వీధుల్లోనూ చెత్త కుప్పలు దర్శనమిచ్చాయి.

గిద్దలూరు రూరల్ : మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి బండ నరసింహులు మాట్లాడుతూ సిఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి టి. ఆవులయ్య, మున్సిపల్ కార్మిక యూనియన్ నాయకులు జి.నాగయ్య, మురళి, పాపయ్య, బాలయ్య, వెంకటయ్య, ఇంజినీరింగ్ కార్మికులు మౌలాలి, వెంకట్రావు పాల్గొన్నారు.

మార్కాపురం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయాలని ఎపి మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. హామీలు అమలు చేయాలని కోరుతూ మార్కాపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగంలోని కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బరాయుడు మాట్లాడారు. గత ఎన్నికల ముందు సిఎం జగన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గొట్టం హరికష్ణ, ఆరేపల్లి వెంకటరమణ, పాలువాది శ్రీనివాసులు, సింగ్, ఇసుకపల్లి కనకయ్య, షేక్ అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి పి.రూబెన్, వైసిపి నాయకుడు ఉడుముల కోటిరెడ్డి మద్దతుగా పాల్గొని సంఘీభావం తెలిపారు.

కనిగిరి : మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిూస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె. ఖాదర్ వలి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చార్లెస్, మార్క్ ,గరటయ్య, దస్తగిరి ,రమణమ్మ ,ఈశ్వరమ్మ ,దానియేలు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిూస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇట్టానాగయ్య,పట్టణ కార్యదర్శి పి ఏడుకొండలు, నాయకులు పద్మ, కోటేశ్వరరావు, గోవిందు, కోటేశ్వరరావు, దాసు, పిచ్చయ్య, సామియేలు, చెన్నమ్మ, కోటేశ్వరి, రమణ, సరిత, కల్యాణి, సురేఖ,బ్రహ్మయ్య,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పొదిలి : మున్సిపల్ కాంటాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు. కాంటాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహించారు. అందులో భాగంగా కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా, ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ నగర పంచాయతీ నాయకులు సుబ్బయ్య, నరసింహాం, కోటేశ్వరరావు, నాగేంద్రమ్మ, హాజరత్తమ్మ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

మార్కాపురంలో నిరసన తెలుపుతున్న కార్మికులు

పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ పాలేటి ఆదిత్యవిక్రం

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

క్రిస్టమస్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు పేదలు, వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని పాస్టర్ రెవరెండ్ పి నాని బాబు అన్నారు. మండలంలోని పాపాయిపాలెం సెయింట్ మార్క్ లూదరన్ చర్చిలో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాపాయిపాలెం గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తను పరామర్శిస్తున్న నక్క ఆనందబాబు

మోహనకృష్ణకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంకు చెందిన డివి మోహనకృష్ణ అనే టిడిపి యువకుడు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తుండగా సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వైద్యశాలకు వెళ్లి పరామర్శించాడు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అదే గ్రామానికి చెందిన కొడాలి సత్యనారాయణ అనే టిడిపి నాయకుడు అనారోగ్యంతో ఇదే వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అతన్నీ పరామర్శించి తగిన సలహాలు ఇచ్చారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, వామనపల్లి కోటేశ్వరరావు, పులిమి డోలా శివకుమార్, దీపాల శివప్రసాద్ ఉన్నారు.

విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని కోరుతూ ఈనెల 26నుండి 29వరకు విధులు బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకృష్ణ తెలిపారు. జిల్లా జడ్జికి మంగళవారం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. యాక్ట్ రద్దు చేసే వరకు నిరసనలు, దశల వారీ ఉద్యమంతో ప్రజలను చైతన్య వంతులను చేస్తామని తెలిపారు.

మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - సంతనూతలపాడు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ అద్వర్యంలో మండలంలోని ఎండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణంలో 3 నెలల పాటు ఉచితంగా కంప్యూటర్ కోర్సు నేర్పుతున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ అంజమ్మ మంగళవారం తెలిపారు. 15నుండి 45సంవత్సరాలలోపు వయస్సు గలవారు ఈ శిక్షణకు అర్హులని ఆమె తెలిపారు. శిక్షణ అనంతరం ధృవీకరణ పత్రం ఇస్తారని తెలిపారు. కావున ఆసక్తి ఉన్న నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 99630 05209కి సంప్రదించాలన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

ఆడుదాం ఆంధ్ర ప్రారంభిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి

ఆటల పోటీలు ప్రారంభిస్తున్న ఎంపి మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి - అద్దంకి

ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం వెనుక మన ప్రభుత్వానికి రెండు ప్రధాన ఉద్దేశాలు ఉన్నాయని, గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు పోతాయనేది రెండవ అంశంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం తీసుకున్నట్లు వైసిపి ఇన్‌ఛార్జి పానెం హనిమిరెడ్డి చెప్పారు. గ్రామాల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేసేందుకు ఆటల పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ప్రతిభ గల క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తుందని జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. స్థానిక జడ్పీ హై స్కూల్ ఆవరణలో వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ఎంపిడిఓ గోరికపూడి నితిన్ అధ్యక్షతన వహించారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తహశీల్దారు సుజాత, ఎంపిపి భూక్యా శాంతి భాయ్, సర్పంచ్ భూక్యా సుమితా భాయ్ రాజానాయక్, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, వైసిపి మండల కన్వీనర్ పఠాన్ కాలేషా వలి పాల్గొన్నారు.

చుండూరు : మండలంలోని యడ్లపల్లి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు తహశీల్దారు డి కనకదుర్గ, జడ్పిటిసి దాట్ల సౌజన్య, మోహన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. వలివేరు, ఎడ్లపల్లి, దుండుపాలెం గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఆడారు. కార్యక్రమం మాజీ జడ్పిటిసి గాదె శివరామకృష్ణారెడ్డి, ఎడ్లపల్లి, వలివేరు సర్పంచులు ఎస్‌కె ముంతాజ్, ఎడ్లపల్లి ఎంపీటీసీ షేక్ అబ్దుల్లా, హెచ్‌ఎం ప్రవీణ్, శ్రీనివాసనగర్ పంచాయతీ సెక్రెటరీ నేతాజీ రవికుమార్, మహిళా అధ్యక్షురాలు శోభారాణి పాల్గొన్నారు.

చీరాల : స్థానిక ఎఆర్‌ఎం హైస్కూల్లో, ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ఆర్డిఓ సరోజినీ, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం మహిళా కౌన్సిలర్లు క్రికెట్ బ్యాట్‌తో కొద్దిసేపు ఆడుతూ క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్ సురగాని లక్ష్మి, చిలకోటి శీను, మల్లెల లలిత రాజశేఖర్, వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి యాతం మేరీబాబున, యువజన విభాగం జిల్లా కార్యదర్శి కోడూరి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

పర్చూరు : నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, స్థానిక ఎంపిడిఓ ప్రద్యుమ్న కుమార్, తహశీల్దారు సంధ్యశ్రీ పర్చూరులో ఆటల పోటీలను మంగళవారం ప్రారంభించారు. పర్చురు, అడుసుమల్లి, ఇనగల్లు, గొల్లపూడి గ్రామాలకు చెందిన క్రీడాకారులు పర్చూరు శారద హైస్కూల్ గ్రౌండ్లో, తిమ్మరాజుపాలెం, ఏదుబాడు, అన్నం భోట్లవారిపాలెం గ్రామాలకు చెందిన క్రీడాకారులు చెరుకూరు1 జెడ్‌పి ఉన్నత పాఠశాల, చెరుకూరు, వీరన్నపాలెం, పోతుకట్ల గ్రామాల క్రీడాకారులు చెరుకూరు2 జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఓ వెంకట రామయ్య, చెరుకూరు సర్పంచ్ పేరం సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు పాలేరు వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, వర్ధిని పాల్గొన్నారు.

చీరాల (కొత్తపేట) : పంచాయతీలోని రావి జయలక్ష్మి, సుబ్బారాయుడు కళ్యాణ మండపంలో షటిల్ బాల్ టోర్నమెంట్‌ను ఎంపిడిఒ కె నేతాజీ, పంచాయితీ కార్యదర్శి బి రమేష్‌బాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ కబీర్ ప్రారంభించారు. బేర్ హాస్పిటల్ గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో భాగంగా వాలీబాల్ పోటీలను రామకృష్ణాపురం పంచాయతీ కార్యదర్శి ఎం కిరణ్ కుమార్ ప్రారంభించారు.

భట్టిప్రోలు : స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపీపీ దీవి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయభాస్కర్, ప్రత్యేక అధికారి హనుమంతరావు ప్రారంభించారు. ఐలవరం, కోనేటిపురం సూరేపల్లి, పెద్దపులివర్రు, వెల్లటూరు, పెదలంక గ్రామాల్లో కబాడీ, వాలీబాల్, కోకో క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బొమ్మ చంద్రశేఖర్, తహశీల్దారు దూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంఈఓ దేవరాజ్ పాల్గొన్నారు.

రేపల్లె : ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, కార్యక్రమంలో ఆర్‌డిఓ బిఎస్ హెలీషారోన్, మున్సిపల్ ఛైర్మన్ కట్ట మంగ, వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశి విశ్వనాధ్ గుప్తా, ఎఎంసి చైర్మన్ దేవగిరి సాంబశివరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

కర్లపాలెం : ఎంపిపి యారం వనజ ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను మండలంలోని యాజలి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో దమ్మనవారిపాలెం సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి కమల, కార్యదర్శులు పద్మావతి, సునీత పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : మండలంలోని నాగండ్ల గ్రామంలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను సర్పంచ్ కంచుగంటి పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, కార్యదర్శి పొదిలి వెంకట్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పంచాయతీ అధికారులు పర్యవేక్షించారు.

సంతనూతలపాడు : మండలంలోని మద్దులూరు గ్రామంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను సర్పంచ్ మైనం శైలజ అమర్నాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, హైస్కూల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీయడమే "ఆడుదాం ఆంధ్ర" లక్ష్యం అని తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు పేర్కొన్నారు. టంగుటూరుతో పాటు జమ్ములపాలెం, తూర్పునాయుడు పాలెం తదితర గ్రామాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ప్రారంభించారు. ఎంఈఓ 2 తన్నీరు బాలాజీ, టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు వాసంతి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు ఎన్ అరుణ, తుల్లిబిల్లి అశోక్ బాబు పాల్గొన్నారు.

చీరాలలో బ్యాటింగ్ చేసి ప్రారంభిస్తున్న సూరగాని లక్ష్మి

ఆడుదాం ఆంధ్ర ఆటలు ప్రారంభిస్తున్న ఇంకొల్లు సర్పంచి

రామకృష్ణాపురంలో వాలీబాల్ ఆట ప్రారంభిస్తున్న కార్యదర్శి

వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ

రంగా విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎంపి మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి - రేపల్లె

దశాబ్దాల కాలం నుంచి ఎదురుచూస్తున్న వంగవీటి మోహన్ రంగ విగ్రహాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మంగళవారం ఆవిష్కరించారు. పాతపట్నం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మోపిదేవి మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడిన రంగాను ఎవ్వరు మర్చిపోరని అన్నారు. రంగ విద్యార్థి దశ నుంచి ఎన్నో ఉద్యమాలు చేశాడని కొనియాడారు. పేదల మనిషని అని అన్నారు. ఈనాటికి ఆయన జ్ఞాపకాలు చెదరలేదని అన్నారు. ఆలాంటి నేత లేకపోవటం పెద్దలోటని అన్నారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు మాట్లాడుతూ పేదల కోసం పనిచేసిన వ్యక్తులు చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. అలాంటి వ్యక్తులలో వంగవీటి మోహనరంగ ఒకరని అన్నారు. ఇలాంటి వ్యక్తులను అందరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో చెరుకుపల్లి, నగరం ఎంపిపిలు మతి దివాకర్ రత్న ప్రసాద్, చింతల శ్రీకృష్ణయ్య, వైసిపి కన్వీనర్లు గడ్డం రాధాకృష్ణమూర్తి, గాదె వెంకయ్య బాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమాటా బాలాజీ, వైసిపి లీగల్ సెల్ కన్వీనర్ అల్లంశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ్ గుప్తా, వైసిపి సీనియర్ నాయకులు ప్రసాదం వాసుదేవ, గరికిపాటి బానుకోటి, బండారు రామారావు, ఎఎంసి చైర్మన్ దేవగిరి సాంబశివరావు, కౌన్సిలర్లు చదలవాడ శ్రీనివాసరావు, ఆకిశెట్టి భార్గవి నాగరాజు, రెడ్డి శివశంకరరావు, వీరెళ్ళ లక్ష్మీ ప్రసన్న, అంజిబాబు, మీసాల మణిశ్రీ శ్రీనివాసరావు, తులసి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నగరం : స్థానిక సెంటర్లోని వంగవీటి మోహన రంగా చిత్రపటానికి ఎంపిపి చితల శ్రీకృష్ణయ్య ఘనంగా నివాళులర్పించారు. వంగవీటి రంగ 35వ వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, నగరం పిఎసిఎస్ అధ్యక్షులు మత్తి రవికుమార్, జాతియ అవార్డు గ్రహీత చింతల ప్రసాద్, నగరం రంగా, కాపు నాయకులు పాల్గొన్నారు.

రంగ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపిపి శ్రీకృష్ణయ్య

సమావేశంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

వైసీపీని ఎన్నికల్లో ఓడిద్దాం

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

ఆడుదాం ఆంధ్ర సంగతి ఎలా ఉన్నా రాబోయే ఎన్నికల్లో వైసిపి ఖచ్చితంగా ఓడించి తీరాలని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జొంతాళిలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో మండలంలోని జనకవరం, బూధవాడ, ఆరికట్ల వారిపాలెం, తూర్పు తక్కెళ్ళపాడు, నూజిళ్ళపల్లి గ్రామాల టిడిపి నేతలు, క్లస్టర్, బూత్ కన్వీనర్, పేజీ నేస్తం సభ్యులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి చేరవేయాలని సూచించారు. వైసిపిపై ప్రజల్లో అసంతృప్తి, అసహనం నానాటికీ పెరుగుతోందన్నారు. ప్రజలకు ఒక్క రూపాయి ఇచ్చి దొడ్డి దారిన రూ.100 లాగేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని ఇంటికి పంపించాలని ప్రజలు తుది నిర్ణయానికి వచ్చారని అన్నారు. పోలీసులు లేకుండా వైసిపి నేతలు ఎవ్వరైనా ప్రజల మధ్యకు ధైర్యంగా రాగలిగారా అని ప్రశ్నించారు. నమ్మి ఓట్లేసిన దళితులు, మైనార్టీలను నట్టేట ముంచిన ఘనుడు జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. మద్య నిషేధం చేసి ఓట్లడుగుతానన్న వ్యక్తి మందు బాబులను 20ఏళ్ల పాటు బ్యాంకులకు తాకట్టు పెట్టాడని అన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి రూ.12,500ఇస్తానని చెప్పి రూ.7,500లు మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేస్తున్నాడని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను వైసిపి మోసం చేసిందని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం వెనక్కు వెళ్లిన విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.

బహుమతులు అందజేస్తున్న మేడికొండ సూరిబాబు

ప్రేమతో జీవించడమే క్రిస్మస్

ప్రజాశక్తి - చిన్నగంజాం

పొరుగువారికి పట్ల ప్రేమ కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ అని స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇన్స్‌పెక్టర్ మేడికొండ సూరిబాబు, స్టేట్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇన్స్‌పెక్టర్ మేడికొండ రమేష్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్ద చర్చి వద్ద క్రిస్మస్ క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దైవ సేవకులు అబ్రహం లింకన్, ఆనంద్, విజయ్, సమూయేలు, శ్రీనివాసరావు, జైసన్ బాబు క్రీస్తు పుట్టుక, దైవ వర్తమానాన్ని అందజేశారు. రేషన్ డీలర్ సంఖ్యా విశ్వనాథం జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుజాత పేదలకు సమకూర్చిన దుప్పట్లను పంపిణీ చేశారు. బైబిల్ పరీక్షల్లో 2వ బహుమతి, 3వ బహుమతి, 4వ బహుమతిని సత్యం హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ హరినాథ్ బాబు రూ.7వేలు, ఉద్యోగుల సంఘం సభ్యుడు చప్పిడి చక్రపాణి రూ.4వేలు, జ్యోతి సురేంద్ర రూ.3వేలు అందించగా వాటిని జ్యోతి వెంకటేశ్వర్లు, బడుగు శారమ్మ, చప్పిడి చక్రపాణి, బేతాళ సౌజన్య, మేడికొండ సూరిబాబు, గాలి శ్వేతకు అందజేశారు. పరీక్షల్లో 25మంది పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కొచ్చర్ల గ్రామం సర్పంచ్ కోపెల దేవరాజు, చిన్నగంజాం పంచాయతీ వార్డు సభ్యులు మార్పు సన్నీ బహుమతులను అందజేశారు. క్యారల్స్ లో పాటలు పాడిన బాలికలకు క్రిస్మస్ కానుకలను మేడికొండ ప్రేమ్ కుమార్, కళాసాగర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం సభ్యులు నాగమల్లేశ్వరరావు, ఉబ్బతోటి సుబ్బారావు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ఎంఎల్ఎ అనగాని సమక్షంలో టిడిపిలో చేరిన లాయర్

ప్రజాశక్తి - రేపల్లె

టిడిప ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంఎల్ఎ అనగానీ సత్యప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని 28వ వార్డుకు చెందిన ప్రముఖ న్యాయవాది కొలుసు రామా రావు ఎమ్మెల్యే అనగాని సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఆలోచనతోనే టిడిపిలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. వైసిపి నాలుగు న్నరేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని అన్నారు. రానున్న రోజుల్లో టిడిపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు వంగవీటి మోహనరంగ అని అన్నారు. అటువంటి నాయకుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో నిజాంపట్నం జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, న్యాయవాదులు అనగాని శ్రీనివాసమూర్తి, గురిందపల్లి రామారావు, జనసేన పట్టణ కార్యదర్శి రాసంశెట్టి మహేష్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని అనంతవరం ఎస్‌సి కాలానీకి చెందిన 20కుటుంబాలు మంగళవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు వారికి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల : టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలోని గంజిపాలెంలో మంగళవారం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, కౌతరపు జనార్ధనరావు, ఉసురుపాటి సురేష్, నరాల తిరుపతిరాయుడు, గుమ్మ వెంకటేష్, గుత్తి మల్లికార్జునరావు, గొల్లప్రోలు సుబ్బారావు, పాకల సత్యనారాయణ, రోశయ్య, హనుమంతరావు, ఎర్రిబోయిన సుబ్రహ్మణ్యం, పాండు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన ఎస్‌సిలు

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడ్డా..

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి -రేపల్లె

రాజకీయాల్లో క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉందని, అసత్య కథనాలతో సునకానందం పొందొద్దని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు హితవు పలికారు. ఇటీవల తన రాజకీయ దైనందిన కార్యక్ర మాలను వక్రీకరిస్తూ కొన్ని పత్రికలు కథనాలు ప్రచురిం చడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. తన స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019ఎన్నికల్లో తాను ఓడిపోయినప్పటికీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనకు ఉన్నత పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. రాజకీయాల్లో తనకు లభించిన సముచితస్థానం ప్రజలం దరిదని అన్నారు. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉండే వ్యక్తినని చెప్పారు. సీటు వ్యవహారంలో తాను ఎంపీగా ఉండటం, సామాజిక సమీకరణాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిష్టానం డాక్టర్ ఈవూరు గణేష్‌ను ఇన్‌ఛార్జిగా నియమించిందని అన్నారు. డాక్టర్ గణేష్‌ను గెలిపించేందుకు వైసీపీ నాయకత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అధిష్టాన నిర్ణయాన్ని తాను

విలేకర్ల సమావేశంలో ఎంపి మోపిదేవి వెంకటరమణారావు

విభేదించినట్లు వ్రాయటం కరెక్టు కాదని అన్నారు. ఇటీవల చెరుకుపల్లిలో ఉపాధ్యాయులు నిర్వహించిన సమావేశంలో తాను మాట్లాడిన మాటలకు సంభందం లేని అంశాలతో లింకుపెట్టి రాయడాన్ని ఖండించారు. తన సామాజికవర్గానికి చెందిన పెద్దలు కూడా అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కోరారు. రాజకీయాలకు కులం రంగు అపాదించొద్దని సూచించారు. అధిష్టానం నియమించిన అభ్యర్థి విజయానికి పార్టీ శ్రేణులు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధా కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

తీవ్రగాయాలతో బాలుడు

సాయం కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆడుతూ పాడుతూ చిన్న చిన్న మాటలతో అందరిని నవ్విస్తున్న చిన్నోడు పొయ్యి మీద పెట్టున్న సాంబార్లో పడి సగం వరకు కాలిపోయాడు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన శింగరాయకొండ మండలం సోమరాజు పల్లి పంచాయతీలోని తిరుమల పట్టాభి నగర్‌లో జరిగింది. కాలనీకి చెందిన మస్తాన్ వలి, మనిషాల కుమారుడు 3సంవత్సరాల మహమ్మద్ గ్రామంలోని ఓ ఫంక్షన్ వద్ద వంటలు చేస్తున్న సమయం లో తోటి చిన్న పిల్లలతో ఆడుకుంటూ వచ్చి పొయ్యి మీద ఉన్న సాంబారు వండుతున్న గిన్నెలపై పడ్డాడు. తల దగ్గర నుంచి నడుముల వరకు ఆ సాంబార్లో పడిపోయాడు. తల్లడిల్లు పోయిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో విజయవాడకు తరలించాలని సూచించారు. అక్కడ అంకుర ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తు న్నారు. బాలుని తండ్రి మస్తాన్ వలి స్థానికంగా థమ్సప్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తుంటాడు. అక్కడ వచ్చే అరకొర జీతంతో కుటుంబాన్ని గడుపుకుంటున్నాడు. పూర్తి స్థాయిలో వైద్యం చేయించేందుకు స్తోమత లేకపోవడంతో

హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలుడు

మిత్రులకు పరిస్థితి వివరించారు. థమ్సప్ కంపెనీ డీలర్స్ నుంచి సహాయం చేయటం మొదలుపెట్టారు. ఒక్క రోజుకి ఆసుపత్రిలో రూ.30వేలు ఖర్చు అవ్వడంతో భరించలేని కుటుంబం అప్పు చేసి వైద్యం చేస్తున్నారు. దాతలు సహ కరించాలని వేడుకొంటున్నాడు. వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ పటేల్ ఆధ్వర్యంలో ఇప్పటికే రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ఆసుపత్రికి వెళ్లి అందజేశారు. సాయం చేసేందుకు నజీర్ భాష 8186897577, మస్తాన్ వలి 9032 048319 ఫోన్ నెంబర్లకు గూగుల్ పే ద్వారా చేయాలని కోరుతున్నారు.

ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు బహుకరిస్తున్న రోటరీ ప్రతినిధులు

పిహెచ్‌సికి కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

సీనియర్ రొటేరియన్ సంకా సుబ్రహ్మణ్యం (బాబు) సౌజన్యంతో మండలంలోని గాజులపాలెంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు వచ్చే పేషెంట్స్ సౌకర్యం కోసం 20కుర్చీలు మంగళవారం రోటరీ ఆధ్వర్యంలో బహుకరించారు. యుపిహెచ్ ప్రజలకు బాగా సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని డాక్టర్ జయసింహ అన్నారు. సిబ్బందిని, రోటరీ ప్రెసిడెంట్ మలాది శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, పూర్వ అధ్యక్షులు, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ, నర్రా శ్రీలక్ష్మి, తమ్మన శ్రీనివాసరావు, బి శివధర పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని కోరుతూ పంచాయితీ కార్మికుల ధర్నా

పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం మళ్లీ ధర్నా చేశారు. పెండింగ్ బకాయిలు ఇస్తామన్న అధికారులు ఇంతవరకు ఇవ్వలేదని కార్మికులు పేర్కొన్నారు. క్రిస్టమస్ పండుగ రోజు కూడా పనిచేసిన జీతాలు చెల్లించకపోవడంతో పండుగ జరుపుకునేందుకు ఇబ్బందులు పడ్డట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ కైనా జీతాలు ఇస్తారని ఎదురు చూసామని పేర్కొన్నారు. అయినా ఇచ్చే పరిస్థితి కనిపించ లేదని పారిశుధ్య కార్మికులు పి వెంకటేశ్వర్లు, ఎం రంగారావు, బాబురావు తెలిపారు. అదికారులు స్పందించి తమ వేతనాలు ఇవ్వాలని కోరారు.



విలేకర్ల సమావేశంలో వైసిపి ఇన్‌చార్జి హనిమిరెడ్డి

జగన్‌పై విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి -అద్దంకి

జగన్ సంక్షేమ పథకాలకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి భయంతో టిడిపి, జనసేన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వైసిపి ఇన్చార్జ్ పానెం హనీమిరెడ్డి అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి బంగళలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రతి కార్యక్రమం కింది స్థాయిలోకి చేరువై జయప్రదం అయినట్లే ఆడుదాం ఆంధ్ర కూడా సచివాలయాల పరిధిలో పండుగ వాతావరణం తెచ్చిందని అన్నారు. యువతీ, యువకులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పదకాలు అమలు చేస్తూ ప్రజాదరణ పొందారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మంచి పనులు చేస్తున్నప్పుడు అభినందించాల్సింది పోయి విమర్శలు చేయటం సరికాదని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారంతో

సమర్థవంతంగా నేరాల కట్టడి

ఎస్పీ వకుల్‌జిందాల్

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సహకారంతో సమర్థవంతంగా నేరాలను కట్టడి చేయగలిగామని చెప్పారు. మంగళవారం బాపట్ల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం సమావేశ హాలులో జిల్లా ఎస్పీ వార్షిక నేర నివేదికను వివరించేందుకు ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2022లో 54 అత్యాచార ఘటనలు చోటుచేసుకోగా 2023లో 41 అత్యాచార ఘటనలు జరిగాయన్నారు. 24 శాతం అత్యాచార ఘటనలు తగ్గాయని చెప్పారు. 2022లో 58 తీవ్ర ఘాత నేరాలు జరిగితే 2023లో 17 తీవ్ర ఘాత నేరాలు జరిగాయి. 70.68 శాతం ఈ నేరాలు తగ్గాయన్నారు.
డబ్బు కోసం హత్య చేసే కేసులు, దోపిడీ, బందిపోటు నేరాలు, రాత్రి సమయంలో జరిగిన దొంగతనాలు, పగలు సమయంలో జరిగిన దొంగతనాలు, సాదారణ దొంగతనాల విషయంలో 2022లో 569 నేరాలు జరిగితే.. 2023లో 462 నేరాలు జరిగాయన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, రాత్రి, పగలు సమర్థవంతంగా గస్తీలు నిర్వహించడం వలన 19 శాతం నేరాలు తగ్గినట్లు తెలిపారు. దొంగతనాలకి సంబందించిన కేసులలో 2022లో 578 కేసులు నమోదు అవ్వగా వాటిలో 313 కేసులను చేధించామన్నారు. 2023లో 480 కేసులు నమోదు అవ్వగా వాటిలో 288 కేసులను చేధించామని, 29 శాతం దొంగతనం కేసుల ఛేదన పెరిగిందని, అంతే కాకుండా చోరీ సొత్తు రికవరీ కూడా 29 శాతం పెరిగిందని చెప్పారు. మిస్సింగ్ కేసులు పరిశీలించగా 2022లో 577 కేసులు రిపోర్ట్ అవ్వగా వాటిలో 394 కేసుల చేధించినట్లు తెలిపారు. అనంతరం బాపట్ల జిల్లా పోలీస్ శాఖ 2024 సంవత్సర వార్షిక క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్, రేపల్లె డిఎస్పీ టి.మురళీకష్ణ, బాపట్ల డీఎస్పీ టి.వెంకటేశులు, చీరాల డీఎస్పీ ఎస్.ప్రసాద్‌రావు, ఏఆర్ డి.ఎస్.పి ఏమ్.డి.హెచ్ ప్రేమ్‌కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర'

ప్రత్యేక ఆకర్షణగా 2 కిలోమీటర్ల జాతీయ జెండా

ప్రజాశక్తి -ఒ ంగోలు కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు జిల్లాలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రాలలోనూ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ ప్రజాప్రతినిధులు, విఐపిలు ఇప్పటికే వివిధ పోటీలలో విజేతలైన క్రీడాకారుల సమక్షంలో పండుగ వాతావరణంలో ఈ క్రీడలకు అంకురార్పణ జరిగింది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో కలెక్టరేట్ నుంచి మినీ స్టేడియం వరకు రెండు కిలోమీటర్ల పొడవైన జాతీయ పతాకంతో నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు బ్యాండ్ వాయిద్యాల మధ్య క్రీడా జ్యోతిని పట్టుకుని కలెక్టర్ ముందుకు సాగగా ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, మున్సపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, చీఫ్ కోచ్ జి.రాజరాజేశ్వరి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.వనజ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో ప్రతిభ చాటి 'ఆడుదాం ఆంధ్రాకు' జిల్లా తరఫున అంబాసిడర్లుగా ఉన్న మనోజ్ఞాయి, హిమాంషా, శ్రీలక్ష్మి, భక్త ధవుడు ఆయనతో కలిసి నడిచారు. మినీ స్టేడియంలో జాతీయ జెండాను, శాప్, ఆడుదాం ఆంధ్రా జెండాలను కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, మేయర్ ఆవిష్కరించారు.

క్రికెట్ ఆడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుర్రా భాస్కరరావు, కార్పొరేటర్లు పసుపులేటి విజయలక్ష్మి, ఈదర వెంకట సురేష్, ఆడుదాం ఆంధ్రా జిల్లా కో-ఆర్డినేటర్ వై. శీనయ్య, పి.డి.లు ఎం.మోహన్ రావు, పి. శివశంకర్ ఎస్.సురేష్, కోచ్లు పి.వేణు, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనంతరం కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, మేయర్, మున్సిపల్ కమిషనర్, డి.ఎస్.డి.ఓ. డి.ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కలెక్టర్ బ్యాటింగ్, బౌలింగ్ వేసి క్రికెట్ క్రీడాకారులలో స్ఫూర్తిని నింపారు.

విజయవంతం చేయాలి

బాపట్ల జిల్లా: జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్స్‌లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రీడా జ్యోతిని వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులకు స్పోర్ట్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అంబాసిడర్స్ రాహుల్, వరుణ్, శివ నాగిరెడ్డి, డి.ఎస్.డి.ఓ పాల్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు, డి.ఇ.ఓ రామారావు, మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాపట్లలో క్రీడాజ్యోతితో కలెక్టర్, ఎమ్మెల్యే

'గురుదత్త' విద్యార్థులకు పతకాలు

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆలిండియా 21వ ఫెడరేషన్ కప్-23లో శ్రీ గురుదత్త విద్యా సంస్థల విద్యార్థులు పలు పతకాలు సాధించారు. ఈ పోటీలకు 17 రాష్ట్రాల నుంచి 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్, రిఫరీ, జడ్జి వరల్డ్ కరాటే ఫెడరేషన్ హని ప్రేమిజిత్ సేన్, ఏషియన్ కరాటే ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ కరాటే (యస్.కె.డి.ఏ.ఏ.పి), సెక్రటరీ కొండూరి కీర్తన్ (ఇండియా టీమ్ కోచ్) ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. విశాఖపట్టణం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ఈనెల 23, 24 తేదీలలో జరిగిన పోటీల 15 సంవత్సరాల కటా విభాగంలో గురుదత్త విద్యార్థి ఎం.శ్రీమణికంఠ బంగారు పతకం సాధించారు. 16 ఏళ్ళ(57 కిలోల) కుమితే విభాగంలో ఎస్కె అబ్దుల్ కబీర్ వెండి పతకం 14వ సంవత్సరాల (58 కిలోల) కుమితే విభాగంలో ఓ.విష్ణు చరణ్ కాంస్యపతకం సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను శ్రీ ప్రతిభ, శ్రీ గురుదత్త విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్, సిఇఒ నల్లూరి జయప్రకాష్ నారాయణ, విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేసినారు. కరాటే కోచ్ నల్లూరి మోహన్ రావుకి అభినందనలు తెలిపారు.

ప్రజలతో మాట్లాడుతున్న దామచర్ల

విజన్ ఉన్న నేత చంద్రబాబు

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఆయన మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు తెలిపారు. జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం ఒంగోలు నగరంలోని 43వ డివిజన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, టీవీ శ్రీరామ్మూర్తి, కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు తోక వీరయ్య, పల్లపోతు వెంకటేశ్వర్లు, కమ్మ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భిక్షాటన చేసి..నిరసన

- మోకాళ్లపై నిలబడి నినాదాలు..
- కొనసాగుతున్న సమగ్ర ఉద్యోగుల సమ్మె

భిక్షాటన చేస్తూ.. నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ అన్ని విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి పిలుపు మేరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. కార్యక్రమానికి జెఎసి జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు అధ్యక్షత వహించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ భిక్షాటన చేసి నిరసన తెలియజేశారు. మోకాళ్లపై నిలబడి నినాదాలు చేశారు. సమ్మెకు ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్ధన్ రెడ్డి, సంఘ బాధ్యులు మద్దతు పలికారు. బిటిఏ జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు జాల రామయ్య సమ్మెకు పూర్తి మద్దతు ఇచ్చి.. రూ.5 వేల విరాళం ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ మాజీ సూపరింటెండెంట్ అడకా స్వాములు, కెజిబివి స్టేట్ జనరల్ సెక్రటరీ కంభం రత్నకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.కళ్యాణి, నరసింహం పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

బాపట్ల: సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని బాపట్లలో ఉద్యోగులు సమ్మె కొనసాగించారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న ఉద్యోగులకు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం.వెంకటేశ్వరరెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి.మాణిక్యరావు పాల్గొన్నారు.

థెరిసమ్మ ఆశయాలను కొనసాగిస్తాం..

మంత్రి సురేష్

నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

జార్జి విద్యాసంస్థల చైర్‌పర్సన్, కీర్తిశేషులు చెరుకూరి థెరిసమ్మ ఆశయాలు కొనసాగిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చెప్పారు. మంగళవారం సాయంత్రం స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో థెరిసమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఆమె కడుపున పుట్టడం అదృష్టమన్నారు. ఉపాధ్యాయురాలిగా కొనసాగుతున్న సమయంలో థెరిసమ్మ పేద పిల్లల గురించి ఆలోచించే వారన్నారు. మారుమూల ప్రాంతమైన మార్కాపురం ప్రాంతంలోని పేద పిల్లలకు సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకువచ్చేందుకు డాక్టర్ శామ్యూల్ జార్జితో పాటు థెరిసమ్మ విశేష కృషితో జిల్లాలోనే మొదటి ఇంజనీరింగ్ కళాశాలను మార్కాపురంలో స్థాపించడం జరిగిందన్నారు. అంతకు ముందు జార్జి-థెరిసమ్మల ఘాట్ వద్ద ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆ కళాశాల డైరెక్టర్ ఆదిమూలపు విశాల్, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో

చక్కటి ప్రణాళికతోనే విజయం

ఎమ్మెల్సీ లక్ష్మణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-బాపట్ల

చక్కటి ప్రణాళిక, పోటీతత్వం, ఆత్మ విశ్వాసంతో కష్టపడి చదివితే పోటీ పరీక్షల్లో అభ్యర్థులకు విజయం తథ్యమని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం బాపట్ల శ్రీ భావపురి విద్యా సంస్థలో యుటిఎఫ్, జెవివి, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రూప్-2 పోటీ పరీక్షల అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు సంధాన కర్తగా యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జడ వినయ్‌కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పోటీ పరీక్షలు రాసే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. పోటీ ఏ స్థాయిలో ఉన్నా ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాస్తే మంచి మార్కులు పొంది ఉద్యోగం సాధించవచ్చన్నారు. రకరకాల పుస్తకాలు చదవడం కంటే ఒకే పుస్తకాన్ని అనేక మార్లు చదవడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. తొలుత గ్రూప్-2 స్టడీ మెటీరియల్‌ను లక్ష్మణరావు ఆవిష్కరించారు. సదస్సుకు హాజరైన అభ్యర్థులకు భావపురి విద్యాసంస్థల అధినేత సమకూర్చిన 100 పేజీల స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాస రావు, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు, శ్రీ భావపురి విద్యాసంస్థల అధినేత ఆవుల వెంకటేశ్వర్లు, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు వై.భాస్కరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాపయ్య, ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివశంకర్, ఆర్య, గ్రూప్-2 అధికారి కె.శివ చైతన్య, రిటైర్డ్ లెక్చరర్ శాంతారాం, టి.వెంకట సుబ్బారావు, విలియంబుత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్యామ్ లివింగ్‌స్టన్, మేథా కాలేజ్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.